# నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

నర్సంపేట/ప్రజాజ్యోతి :

నర్సంపేట లోని ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాలలను గురువారం కలెక్టర్ సందర్శించి ఆసుపత్రి ఆవరణ తో పాటు కళాశాల లెక్చర్ హాల్ హాస్టల్ యందు పర్యటించి వైద్య విద్యార్థులలో మాట్లాడి వారికి అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాల లో విద్యార్థుల కు మెరుగైన వసతులు కల్పించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అధికారులను ఆదేశించారు. శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది..






జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

వరంగల్

హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం

శుక్రవారం,7,ఫిబ్రవరి, 2025 www.prajajyothinews.com పేజీలు :10


## మందుబాబులకు అడ్డాగా..

# డోర్నకల్ బస్టాండ్



- అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిన వైనం
- ముండ్ల కంపల్లో ప్రయాణ ప్రాంగణం
- జిల్లా కేంద్రాలకు వయా డోర్నకల్ బస్సుల కనెక్టివిటీ జరపాలి...

డోర్నకల్ ఫిబ్రవరి 6 (ప్రజాజ్యోతి) :

నియోజకవర్గ కేంద్రమైన డోర్నకల్లో నిర్మించిన బస్టాండు లోపలకి బస్సులు రావు.ప్రయాణికులకు సేవలు అందించకుండానే శిథిలావస్థకు చేరుకుంది.బస్సుల కోసం రోడ్డు పక్కనే నిరీక్షించాల్సిన పరిస్థితి.దీంతో మహిళలు, వృద్ధులు,విద్యార్థులు అవస్థలు పడుతున్నారు.ప్రధాన వీధులకు అందుబాటులో బస్టాండ్ లేకపోవడం కారణంగా చెప్పవచ్చు.ఊరు శివారుకు ఉండడం బస్సులు బస్టాండుకు వెలుపలనే తిరుగుతున్నాయి.గతంలో అధికారుల చొరవతో బస్టాండ్ కు బస్సుల రాకపోకలు కొనసాగాయి.దీంతో ఆ ప్రాంతం కళకళలాడింది. ప్రయాణికులకు ఆ సంతోషం కొన్నాళ్లకే ఆవిరైంది.దీంతో పశువులశాలగా, మందుబాబులకు అడ్డాగా మారింది.బస్టాండ్ రోడ్డు వైపు ముండ్ల పొదలు విపరీతంగా పెరగడంతో రాత్రులు అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా మారుతుంది. విషసర్పాలు కూడా సంచరిస్తుండడంతో ఆ చుట్టుపక్కల నివాసం ఉంటున్నవారు భయభ్రాంతులకు గురవుతున్నారు.ఆర్టీసీ అధికారులు చొరవ చూపి వినియోగంలోకి తేవాలని పబ్లిక్ కోరుతున్నారు.



|2|

## డిసిసిబి బ్యాంక్ మేనేజర్లతో

|2|

# సమీక్ష సమావేశం

- త్వరితగతిన తిరిగి కొత్త పంట రుణాలు ఇవ్వాలి
- అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు





## విద్యార్థినులు చదువుల్లో

# అత్యుత్తమ ప్రతిభను చాటాలి..

- విద్యార్థినులతో కలిసి కలెక్టర్ భోజనం - జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



2

## నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. సత్య శారద

సంబంద అంశాలు తన దృష్టికి రావడం జరిగిందని శానిటేషన్ గురించి నర్సంపేట మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయనున్నట్లు, హాస్పిటల్ యందు న్నికల కోడ్ ముగిసిన అనంతరంఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేసి పేషెంట్ సేవలు అందించేందుకు చర్యకు చేపడతామని అన్నారు. అధికారులు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. అంతకు ముందు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో గల డయాలసిస్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ నిర్వహిస్తున్న రిజిస్టర్ ను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సదుపాయాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిని వైద్య కళాశాల నియంత్రణ లోకి తెస్తూ తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టి వి వి పి)ఇటీవల ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని ఇందుకు సంబంధించిన విషయాల తో పాటు వైద్య కళాశాల లో పూర్తి స్థాయి లో చేయాల్సిన ఏర్పాట్ల పై త్వరలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. మోహన్ దాస్ ప్రో. రమేష్, డాక్టర్ కిషన్, ఎమ్మార్వో తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులు చదువుల్లో అత్యుత్తమ ప్రతిభను చాటాలి...

**- విద్యార్థినులతో కలిసి కలెక్టర్ భోజనం**

**- జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 06 ( ప్రజా జ్యోతి ) :** విద్యార్థినులు చదువుల్లో అత్యుత్తమ ప్రతిభను చాటాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. గురువారం సాయంత్రం హనుమకొండ రెడ్డికాలనీలోని తెలంగాణ ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల విద్యార్థినులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ పట్టికను పరిశీలించారు. వంట సామగ్రి భద్రపరిచిన స్టోర్ రూమ్ ను తనిఖీ చేశారు. భోజనశాలను పరిశీలించి వివరాలను బీసీ వెల్ఫేర్ డిడి రామ్ రెడ్డి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పుష్పరాణి ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థినుల విద్యా ప్రగతి, వసతి గృహంలో కల్పిస్తున్న సదుపాయాలు గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వివిధ కళాశాలలకు ఆర్టీసీ బస్సులలో వెళు_న్నామని, కళాశాల వసతి గృహం వద్ద ఆర్టీసీ బస్సులు ఆగే విధంగా చూడాలని కలెక్టర్ ను విద్యార్థినులు కోరారు. ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సులు ఆగేవిధంగా చూస్తానని హామీ ఇచ్చారు.

**విద్యార్థినులతో కలిసి కలెక్టర్ భోజనం**

అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థునులకు మెనూ ప్రకారం అన్ని సదుపాయాలను కల్పించాలన్నారు. వసతి గృహానికి దోమలు రాకుండా మెష్ ను ఏర్పాటు చేయించాలన్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## డిసిసిబి బ్యాంక్ మేనేజర్లతో సమీక్ష సమావేశం

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 06 (ప్రజా జ్యోతి) :**

వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో గురువారం తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు అధ్యక్షతన డిసిసిబి బ్యాంక్ మేనేజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుణ మాఫీ 2024 కింద లబ్ధి పొందిన రైతులకు త్వరితగతిన తిరిగి కొత్త పంట రుణాలు ఇవ్వవలసిందిగా సూచించారు. అదేవిధంగా అర్హత గల రైతులకు సంబంధించిన ఇన్వాలీడ్ ఆదార్ లు గా ఉన్నటువంటి ఎర్రర్ లను ప్రభుత్వం వారి అనుమతితో సరియైన ఆధార్ కాపీలను సమర్పించి రైతులకు లబ్ధి చేకూరేలా చేయాలని సూచించారు. నిర్దేశించిన టార్గెట్స్ అన్నింటిని గడువు లోగా సాధించాలని, ప్రతి నెల వారీగా వ్యక్తిగత పెర్ఫార్మన్స్ ఇంప్రూవ్ అవ్వని యెడల తగిన చర్యలు తీసుకోవాలని సీఈఓని ఆదేశించినారు. సంఘాల ద్వారా ఇచ్చి ఉన్న రుణాలను కూడా లీగల్ గా కవర్ చేసి రికవరీ చేసి సంఘాలను పటిష్టం చేయాలని సూచించారు. ఐ ఆర్ ఎ సి నామ్స్ కి లోబడి 31.03.2025 సంవత్సరానికి గాను నిరార్ధక ఋణాలుగా వర్గీకరించబడిన మొండీ బకాయిలను 2% కి మించకుండా రికవరీ చేయాలనీ మేనేజర్లను ఆదేశించడం జరిగింది. ఈ సమావేశంలో సీఈఓ వజీర్ సుల్తాన్, డీజీఎం అశోక్, ఏజిఎంలు మధు, గొట్టం స్రవంతి, బోడ రాజు, గంప శ్రవంతి, కృష్ణమోహన్, డిఆర్ ఓఎస్డీ విజయ కుమారి, వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

## హసన్ పర్తి లో స్పోర్ట్స్ మీట్

**హసన్ పర్తి, ఫిబ్రవరి–06(ప్రజాజ్యోతి):**

ఈ నెల 8,9తేదీలలో హసన్ పర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ హై స్కూల్ లో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర వరంగల్ జిల్లా అధికారి చింతల అన్వేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఇక్కడ నిర్వహించే ఆటల పోటీలలో యువకులకు వాలీబాల్, రన్నింగ్, షెటిల్ సింగిల్స్ పోటీలను నిర్వహించడం జరుగుతుంది.యువతులకు కబడ్డీ గ్రూప్, షటిల్ సింగిల్స్, రన్నింగ్ పోటీలను నిర్వహించడం జరుగుతుంది.ఈ యొక్క ఆటలు ఆడే క్రీడాకారుల వయస్సు 18 సం.నుండి 29 సం.వయసు గల హసన్ పర్తి మండల పరిధిలోని యువతీ,యువకులు పాల్గొనవచ్చని తెలిపారు. గెలుపొందిన విజేతలకు సర్టిఫికెట్, మెమొంటో ఇవ్వడం జరుగుతుంది. క్రీడాకారులు ఎన్రోల్మెంట్ చేసుకోవడానికి క్రింద తెలుపబడిన మంద రాజేష్ 9963945620 ఫోన్ నెంబర్ కు సంప్రదించగలరు.

# మందుబాబులకు అడ్డాగా డోర్నకల్ బస్టాండు

**డోర్నకల్ ఫిబ్రవరి 6 (ప్రజాజ్యోతి) :** నియోజకవర్గ కేంద్రమైన డోర్నకల్లో నిర్మించిన బస్టాండు లోపలకి బస్సులు రావు.ప్రయాణికులకు సేవలు అందించకుండానే శిథిలావస్థకు చేరుకుంది.బస్సుల కోసం రోడ్డు పక్కనే నిరీక్షించాల్సిన పరిస్థితి.దీంతో మహిళలు, వృద్ధులు,విద్యార్థులు అవస్థలు పడుతున్నారు.ప్రధాన వీధులకు అందుబాటులో బస్టాండ్ లేకపోవడం కారణంగా చెప్పవచ్చు.ఊరు శివారుకు ఉండడం బస్సులు బస్టాండుకు వెలుపలనే తిరుగుతున్నాయి.గతంలో అధికారుల చొరవతో బస్టాండ్ కు బస్సుల రాకపోకలు కొనసాగాయి .దీంతో ఆ ప్రాంతం కళకళలాడింది. ప్రయాణికుల కు ఆ సంతోషం కొన్నాళ్లకే ఆవిరైంది.దీంతో పశు వులశాలగా,మందుబాబులకు అడ్డాగా మారింది. బస్టాండ్ రోడ్డు వైపు ముండ్ల పొదలు విపరీతంగా పెరగడంతో రాత్రులు అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా మారుతుంది. విషసర్పాలు కూడా సంచరిస్తుండడంతో ఆ చుట్టుపక్కల నివాసం ఉంటున్నవారు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఆర్టీసీ అధికారులు చొరవ చూపి వినియోగంలోకి తేవాలని పబ్లిక్ కోరుతున్నారు.

### జిల్లా కేంద్రాలకు వయా డోర్నకల్ కనెక్టివిటీ జరపాలి

**బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు లఖన్ వ్యాస్**



ఎక్కడైనా పల్లెలు,పట్టణాలు దినదిన అభివృద్ధి చెందుతాయి.డోర్నకల్ అభివృద్ధి మాత్రం మూడు అడుగుల ముందుకు.. ఆరడుగులు వెనక్కి అన్న చందంగా ఉంది.డోర్నకల్ నియోజకవర్గ కేంద్ర అభివృద్ధి కాగితాలకే పరిమితం అవుతుంది.అభివృద్ధి ప్రధాన రహదారులకే పరిమితమైంది.డెవలప్మెంట్ విస్తరింప చేయాల్సిన అవసరం ఉంది.పాలకుల చిన్న చూపు ఈ ప్రాంత ప్రజలకు శాపంగా మారింది.బస్టాండ్ ను వినియోగంలోకి తెచ్చే మార్గాలు స్థానిక నాయకులు అన్వేషించాలి.ఖమ్మం – మహబూబాబాద్ – వరంగల్ ఆర్టీసీ బస్సులు వయా డోర్నకల్ మీదుగా వెళ్ళుటకు పాలకులు కృషి చేయాలి.చెయ్యాలని సంకల్పిస్తే సాధ్యమవుతుంది.

### బస్టాండ్ వినియోగంలోకి తెచ్చుటకు కృషి చేస్తాం

**– కాంగ్రెస్ నాయకులు మాదా శ్రీనివాస్**



ఎమ్మెల్యే రామచంద్రనాయక్ దృష్టికి తీసుకువెళ్లి బస్టాండ్ వినియోగంలోకి తెచ్చుటకు కృషి చేస్తాం. దోబీ ఘాట్ ప్రారంభోత్సవం,ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఏర్పాటు జరగనున్నాయి.నిలిచిన అభివృద్ధి పనులు పూర్తి కానున్నాయి.డోర్నకల్ అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రత్యేక చొరువ చూపుతున్నారు.నాణ్యమైన విద్య,వైద్యం అందించుటకు ఐ.టీ.సీ తరహాలో కాలేజీ ఏర్పాటుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారు.

### బస్టాండ్ వినియోగానికి దృష్టి సారిస్తం – మహబూబాబాద్ డిపో మేనేజర్ శివ ప్రసాద్

డోర్నకల్ బస్టాండ్ ఆవరణంలో దట్టంగా పెరిగిన ముండ్ల పొదలు తొలగించి వినియోగంలోకి తెస్తాం. బస్టాండులో బస్సులు ఎక్కిదిగే ప్రయాణికులు లేకపోవడం,పట్టణానికి శివారుగా ఉండటం ఇబ్బందిగా మారింది.కమర్షియల్ గా డెవలప్ చేసి ప్రయాణికుల రాకపోకలకు ప్రయత్నం చేస్తాం. సివిల్ సెక్షన్ డిఈ,ఏఈ,ఈఈ మూడు లెవెల్స్ ఆఫీసర్స్ కు తెలిపామన్నారు. రెండు వారాల్లోపు సంబంధించి చర్యలు చేపడతామని త్వరలోనే అందుబాటులోనే తీసుకొస్తామని వ్యాఖ్యానించారు. బస్సు సర్వీసులు పెంచుటకు కృషి చేస్తున్నాం. అని పేర్కొన్నారు.

# భారతదేశ ఆర్థిక వ్యవస్థ కార్పొరేట్ కనుసైగల్లో కొనసాగుతుంది

**- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి**



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 6(ప్రజా జ్యోతి):** దేశ ఆర్థిక వ్యవస్థ సంక్షేమంలో కొనసాగుతూ ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి 1.లక్ష 94 లక్షల కోట్ల రూపాయలు అప్పుల తో భారతదేశ ఆర్థిక వ్యవస్థ కొనసాగుతుందని, కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కార్పొరేట్ కంపెనీల చేతుల్లో కనుసన్నల్లో నడుస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ధ్వంసం చేస్తున్నాయని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు , మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. గురువారం మండలానికి విచ్చేసిన చాడ మాట్లాడుతూ దేశంలో దారిద్ర దిగువ రేఖకు ప్రజలు నిరంతరం పెరుగుతావుంది కార్పొరేట్ కంపెనీల చేతుల్లో లక్షల కోట్ల రూపాయలు వ్యాపారం సాగుతోంది ప్రజల సంక్షేమం మరిచి ఈ దేశ వ్యవస్థను తమ గుప్పెట్లో పెట్టుకుని పూర్తిగా రాజకీయ అంతర్గతంగా ప్రేరేపిస్తున్నాయి. లాభాల్లో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు గుప్త..పెట్టుబడిదారులకు కార్పొరేట్ కంపెనీలకు దారా దత్తం చేసే కుట్ర కొనసాగుతా ఉంది. దేశ అభివృద్ధికి ఆటంకంగా కొనసాగుతోంది... ప్రధాని నరేంద్ర మోడీ హిందుత్వ ఏజెండాతో ఇతర మతాలను రెండో శ్రేణిగా కొనసాగుతూ ప్రజల మధ్య రెచ్చగొట్టే విధంగా తన విధానాలను కొనసాగి స్తూ లౌకిక ప్రజాస్వా మ్యానికి ముప్పు వాటిల్లే విధంగా ఈ కేంద్ర ప్రభు త్వం నడు స్తుంది. ప్రజాస్వా మ్యాన్ని లౌకికత త్వాన్ని భారత రాజ్యాం గాన్ని కాపాడ కోసం ప్రజలు చైతన్యం కావాలని ప్రజాసా ్వమ్యాన్ని కొనసాగిం చేందుకు ప్రజాస్వామ్యవాదులు కదిలి రావాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంక రెడ్డి కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారుల్లోకి రాకముందు వారిచ్చిన హామీలైననుండి రైతు భరోసా రెండు లక్షల రుణమాఫీ , ఆశ, అంగన్వాడిలా వర్కర్స్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం బకాయిలను విడుదల చేసి పేదవారిని ఆదుకోవాలని చట్టంలో ఉన్న అంశాలను అమలు చేయాలని చాడ వెంకటరెడ్డి కోరారు .రాష్ట్రంలో బీసీ జనాభా జన గణన రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రజల్లో స్థితి నెలకొన్నని పూర్తి సమాచారాన్ని ప్రజలకు ముందుకు లెక్కలతో సహా.తేవాలని. ప్రజల అపోహలను దూరం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా కొత్తకొండ ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా తల్లి ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న చాలా వెంక టరెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు .విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుట్కూరు రాములు, కర్రె లక్ష్మణ్, రైతు సంఘం నాయకులు కొంగల రామచంద్రారెడ్డి.. ఆదరి..రమేష్ మార్పు సంజీవరెడ్డి.. సుంచు కుమారస్వామి రవి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**హసన్ పర్తి, ఫిబ్రవరి –06(ప్రజాజ్యోతి):** అసమానతలను సరిచేయడమే ఎస్సీల వర్గీకరణ ఉద్దేశ్యమని హసన్ పర్తి మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు రామంచ దయాకర్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో బిల్లు ఆమోదింపజేసి,చట్టభద్దత కల్పించడం పట్ల గురువారం కాంగ్రెస్ పార్టీ హసన్ పర్తి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రామంచ దయాకర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలు, రిజర్వేషన్ లు ఎస్సీలలో జనాభా దామాషా ప్రకారం అన్ని వర్గాలకు అందాలని గత 30సంవత్సరాల నుండి ఉద్యమం చేస్తున్న మాదిగల కల నెరవేరిందన్నారు .దేశంలో ఎస్సీ వర్గీకరణ చేయడానికి ఏ రాష్ట్రం ముందుకురాని సమయంలో మొట్ట మొదటిసారిగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వచ్చి వర్గీకరణ అమలు చేసే ప్రణాళికను రూపొందించడం హర్షించదగ్గ విషయమన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రామంచ దయాకర్,కాంగ్రెస్ నాయకులు ఎర్ర ప్రకాష్, రేణుకుంట్ల అశోక్,రామంచ ప్రభాకర్,జన్ను రవి,మేకల రమేష్, కనపర్తి కిరణ్, వీసం సురేందర్ రెడ్డి,బల్సుకూరి శ్రీనివాస్,బిగుళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఖేలో భారత్ క్రీడోత్సవాలు



**నర్సంపేట/(ప్రజాజ్యోతి) :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా నర్సంపేట శాఖ ఆధ్వర్యంలో జనవరి 25 నుండి జనవరి 28వరకు నిర్వహించిన జయముఖీ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన వంటి ఏబీవీపీ ఖేలో భారత్ క్రీడోత్సవాలు విజయవంతంగా ముగిశాయి. ఈ సంధర్భంగా జయముఖీ ఇంజనీరింగ్ కళాశాలలో ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ముఖ్య అతిథిగా, అతిథిగా కళాశాల ఓ ఎస్ డి చంద్రశేఖర్ రెడ్డి, ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు మాట్లాడుతూ ఏబీవీపీ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఈ ఖేలో భారత్ క్రీడలను నిర్వహించడం జరిగింది అని అన్నారు,ఏబీవీపీ స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ లను ఆదర్శంగా తీసుకుని గత 76 ఏళ్లుగా నడుస్తుంది అని మాట్లాడారు, నేటి కాలంలో యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి యువకులు జీవితాలను నాశనం చేసుకుంటున్నారనీ అన్నారు. అలాగే విద్యార్థులు క్రీడలకు మరియు కళాశాలలకు దూరం అవుతున్నారని మాట్లాడారు. ఏబీవీపీ నిరంతరం విద్యార్థులను , యువతను దేశం కోసం పనిచేసే విధంగా జాతీయా వాదులుగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా చేసుకొని పని చేస్తుంది అని అన్నారు. విద్యార్థులు అందరూ ఏకమై దేశ విద్రోహ శక్తులను తరిమి కొట్టాలని విద్యార్థులకు సూచించారు. అలాగే జీవితంలో గెలుపు ఓటములు సహజం అని చిన్న చిన్న విషయాలకు, పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయని ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తొందరపడి నిర్ణయాలు తీసుకొని ప్రాణాలు తీసుకోవద్దు అని అన్నారు. అనంతరం క్రికెట్, వాలీబాల్, కబడ్డీ క్రీడాకారులకు ప్రథమ ద్వితీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నగర కార్యదర్శి రాకం రాకేష్, జయముఖీ కలశాల కార్యదర్శి ప్రణయ్, కార్యకర్తలు ప్రదీప్, సాయి కృష్ణ, అభిరామ్, రాకేష్ రెడ్డి, క్రీడాకారులు సాయి పవన్, సాయి వివేక్, ప్రదీప్, పరుషురాం, కర్ణ, కలశాల ఫిజికల్ డైరెక్టర్ వెంగల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ 42% ప్రకటించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలియాదవ్**



**కొత్తగూడ ఫిబ్రవరి6(ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చారు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఇవ్వకున్నా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించినందు కృతజ్ఞతలు తెలిపిన కొత్తగూడ మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి యాదవ్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని చెప్పిందే చేస్తుంది రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా మొదటి ప్రాధాన్యత మహిళలకు మరియు రైతులకు కల్పించారు ప్రజా ప్రభుత్వం రాగానే మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం , ఉచిత గృహ జ్యోతి, ఉచిత 500కే వంట గ్యాస్, సన్న వరి ధాన్యం కు 500 బోనస్, ఉద్యోగ అవకాశాలు కల్పించారు, రైతులకు వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పెంపు, గత పది ఏళ్లలో అర్హులైన వారందరికీ ఏ ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వలేదు ... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాగానే తెలంగాణ ప్రభుత్వం సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే అధికారికంగా సర్వే నిర్వహించి కుల గణన చేసి అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు ప్రకటించారు .42% బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తున్నట్లు అసెంబ్లీలో ఆమోదం తెలుపుతూ... నిర్ణయం తీసుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ అనసూయ సీతక్క కు, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ కు మరియు రాష్ట్ర మంత్రివర్గం కు గౌరవ సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు ఎమ్మెల్యేలకు బీసీలకు అండగా సహకరించిన ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిరు.

# ద్విచక్రవాహనం మొరం టిప్పర్? ఢీ..

**-బైక్ మెకానిక్ తీవ్రగాయాలు పరిస్థితి విషమం..!**

**సంగెం, (ప్రజాజ్యోతి):** మండలంలోని గవిచర్ల గ్రామానికి చెంధిన బాషీపాక ప్రవీణ్ వయస్సు 25 సంవత్సరాలు తండ్రి ప్రభాకర్ రోజు వారి కూలి కాగా, బైక్ మేకానిక్ పనులు ముగించుకొని తిరిగి ఇంటికి ద్విచక్ర వాహనం TS 03 EJ 1761)పై వెళుండగా, ఎస్సారెస్పీ కేనాల్ మొరం నింపుకొని తిగారాజుపల్లి నుండి వరంగల్ వైపు వెళ్తున్న మొరం టిప్పర్(TS24TA1526)నంబర్ గల వాహనం ద్విచక్ర వాహనాన్ని డికొట్టడంతో అక్కడికి అక్కడే స్పృహ తప్పిపోయిన గవిచర్ల గ్రామ వాసి బాషీపాక ప్రవీణ్ ను ప్రమాద స్థలంలో ఉన్న స్థానికులు 108 కు ఫోన్ చేయగా హుటాహుటిన వచ్చిన అంబులెన్సులో ప్రవీణ్ ను వరంగల్ ఎంజిఎం హాస్పటల్ కు తరలించారు. అక్కడి వైద్యులు ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ప్రయివేట్ ఆసుపత్రి కి తీసు కెళ్ళలని కుటుంబ సభ్యులకు సూచించగా, కుటుంబ సభ్యులు ప్రయివేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ప్రవీణ్ ఆరోగ్య పరిస్థితి సీరియస్ గా ఉందని చెప్పడంతో, కుటుంబ సభ్యులు మనోవేదనకు లోనైరు. ఇట్టి విషయం పై సంబంధించిన అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు"ప్రజాజ్యోతి జాతీయ తెలుగు దిన పత్రిక" ద్వారా వేడుకుంటున్నారు.

# మానసిక ఉల్లాసానికి విహార యాత్రలు దోహదపడతాయి


**-సామాజికవేత్త, న్యాయవాది శేర్ల అనిల్ కుమార్**

**-రంగశాయిపేట వాకర్స్ సొసైటీ సభ్యుల విహారయాత్ర**



**వరంగల్ సిటీ ఫిబ్రవరి 6 (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం రంగశాయిపేటకు చెందిన వాకర్స్ సొసైటీ సభ్యులు ఫిబ్రవరి 4నుండి 9వరకు ఐదు రోజులు గోకర్ణం, మురుడేశ్వర్ మరియు గోవా విహారయాత్రకు వెళ్ళారు. ఈ సందర్భంగా వాకర్స్ సొసైటీ సభ్యుడు సామాజికవేత్త, న్యాయవాది శేర్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ గురువారం కర్ణాటక రాష్ట్రంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన మురుడేశ్వర్ దేవాలయాన్ని సందర్శించినట్లు తెలిపారు. నేడు సమాజంలో ఉరుకుల పరుగుల జీవనంలో ప్రతి ఒక్కరు ఒత్తిడితో జీవనం సాగిస్తున్నారు. దాని నుండి ఉపశమనం పొందడం కోసం విహారయాత్రలు చాలా దోహదపడతాయని అన్నారు. కావున సంవత్సరానికి ఒకసారి అయినా ఇలాంటి విహారయాత్రలకు వెళ్లడం వలన ప్రశాంతమైన జీవనాన్ని పొందవచ్చును అని అన్నారు. ఇంకా కుటుంబ సభ్యులతో కూడా వెళ్ళినట్లయితే ఆనందమైన జీవనాన్ని పొందవచ్చునని పేర్కొన్నారు. టూర్ కు వెళ్లిన వారిలో వాకర్స్ సంఘం అధ్యక్షులు బక్కి రవి, కార్యదర్శి బక్కి నాగేందర్, కోశాధికారి గుండు మోహన్, గౌరవ అధ్యక్షులు కుల్ల వీరస్వామి మరియు సభ్యులు శేర్ల అనిల్ కుమార్, పోతు రమేష్, శెంకేషి రాజేష్, కేదాసి రాజేష్, జివ్వాజి సాగర్, గోపాల కుమారస్వామి, కందికొండ కుమారస్వామి, గాదె రవి, సంపత్, కేదాసి రాజేష్, శంకేశి రవీందర్ నక్కీ, తోట మహేందర్, బజ్జూరి ప్రభాకర్, శెంకేషి కిరణ్, పుష్ప, ఎలుగు ఉపేందర్ ఉన్నారు.

# నులిపురుగుల నిర్మూలన పై అవగాహన సదస్సు



**మరిపెడ,ఫిబ్రవరి06(ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10 వ తారీకు న జరిగే జాతీయ నులిపురుగుల దినోత్సవం లో భాగంగా నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం పై మండల స్థాయి అవగాహనా కార్యక్రమం డాక్టర్ రవి ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ రవి మాట్లాడుతూ మరిపెడ మం డలం పరిధిలో 1-19 సంవత్సరాలు ఉన్నా 20893 మంది పిల్లలకు ఆల్బెండాజోలు టాబ్లెట్ ఫిబ్రవరి 10 వ తారీకు వెయ్య డం జరుగుతుందని వివరించారు. నులిపురుగులు ఉన్నా పిల్లలు తరుచుగా కడుపు నొప్పి చెప్పడం, ఆకలి మందగించడం, చదువు పై శ్రద్ధ తగ్గడం, రక్త హీనత, బరువు తగ్గడం, ఎదుగుదల లేకపోవడం వంటి లక్షణాలు కనిపించడం జరుగుతుంది . స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ కృష్ణమూర్తి, ఎంపీడీఓ కనకదుర్గ, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ అనితదేవి, ఎంపీవో సోమ్లాల్, మండలం లో ఉన్న ప్రధానోపాధ్యాయులు, టీచర్స్, హెల్త్ సూపెర్వైసోర్ కృష్ణ, పద్మ, లక్ష్మి, ఆచార్యలు, అంగన్వాడీ సూపెర్వైసోర్, కార్యదర్శులు, ఆశాలు, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.


# పేద విద్యార్థులకు నూతన దుస్తులు పంపిణీ

**-గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మం**




**వెంకటాపురం, ఫిబ్రవరి 6 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా, వెంకటాపురం మండలంలో గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మం నిర్వాహకులు గురువారం వెంకటాపురం మండలంలోని జిల్ల కాలనీ, టేకుల బోరు, మంగవాయి, ముకునూరుపాలెం, రామచంద్రపురం, మొర్రవానిగూడెం, ఆలూబాక, బర్లెబొంద, ఎదిర గ్రామాలలోనీ జి.యస్.యస్ చైల్డ్ కేర్ సెంటర్లలో సుమారు 800 మంది నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు, కొత్త బట్టలులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు మాట్లాడుతూ..నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు కొత్త బట్టలు పంపిణీ చేయడం చాలా సంతోషకరమని ఇటువంటి సహాయాన్ని అందిస్తున్నటువంటి సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మారుమూల గిరిజన గ్రామాలలో పేద పిల్లలకు సహాయం చేయడానికి ఇటువంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సిబ్బంది మురళీకృష్ణారెడ్డి, సతిష్, జీ.యస్.యస్ చైల్డ్ కేర్ సెంటర్ సిబ్బంది ముర్రం రాజేష్, పున్నాం ఆంజనేయులు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణ అభివృద్ధికి నిధులు కేటాయించాలి



**నర్సంపేట/(ప్రజాజ్యోతి) :** 50 లక్షల 65 వేల కోట్ల రూపాయల కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కనీస కేటాయింపులు లేకపోవడం అన్యాయమని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు బడ్జెట్ రూపొందించకుండా దోపిడి వర్గాలకు అనుకూలంగా బడ్జెట్ ప్రవేశపెట్టడం సిగ్గుచేటని ఎం సి పి ఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ ను, తెలంగాణ పట్ల వివక్షపూరిత కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈనెల 8న కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలను దగ్ధం చేసి నిరసన తెలుపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు నర్సంపేట పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆదాని అంబానీ లాంటి కార్పోరేట్ శక్తుల కోసమే కేంద్ర బడ్జెట్ అన్నట్లుగా ప్రవేశపెట్టి రైతులను కూలీలను కార్మికులను మహిళలను సామాజిక తరగతులను విస్మరించారని కనీసం గతంలో కేటాయించిన విధంగానైనా ఈ బడ్జెట్లో నిధులు కేటాయించకుండా కోతలు విధించి ప్రజా వ్యతిరేక బడ్జెట్ గా దోపిడి వర్గాల పాలకులుగా నిరూపించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి వెన్నెముక అయిన వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించేందుకు నిధులు పెంచాల్సింది పోయి సబ్సిడీలు తగ్గించారని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఉపాధి దొరకకుండా బడ్జెట్లో కోత విధించారని పంటల ధరల నియంత్రణకు బడ్జెట్ కేటాయింపులే లేవని ఈ బడ్జెట్ పేదలపై భారాలు-కార్పోరేట్ శక్తులకు వరాలు అన్న మాదిరిగా ఉన్నదని, ఇంకొక వైపు తెలంగాణ రాష్ట్రానికి ఏ విధమైన బడ్జెట్ కేటాయింపులు లేకుండా తీరని అన్యాయానికి వివక్షతకు గురి చేశారని రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న ఒరిగింది శూన్యమని గత ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని పరిపూర్ణంగా అమలు చేసే విధంగా బడ్జెట్ లేదని, ఇలాంటి పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి రాష్ట్ర అభివృద్ధికి వివిధ తరగతులు వర్గాల అభ్యున్నతికి ప్రాధాన్యత ప్రకారం నిధులు కేటాయించే విధంగా పోరాడాలని ఈ క్రమంలో ఈనెల 8న కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ పిలుపుమేరకు ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మల దహనం నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.

# పన్ను చెల్లించిన వారికి చెత్త బుట్టల పంపిణి




**మంగపేట, ఫిబ్రవరి 06(ప్రజా జ్యోతి ):** మంగపేట మండలం కమలాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి ఇంటి, నీటి పన్నులు కట్టిన వారికి గతంలో స్వచ్ఛ భారత్ లో భాగంగా వచ్చిన తడి పొడి చెత్త బుట్టలను పంపిణి చేస్తామని అన్నారు. గ్రామంలో ఎవరైనా పన్నులు చెల్లించని వారు ఉంటే వెంటనే పన్నులు చెల్లించి చెత్త బుట్టలను తీసుకెళ్లానని సూచించారు. అందరు పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధి కి కృషి చేయాలని కార్యదర్శి కిషోర్ సూచించారు.

## మండల సాధనకై ఉప్పెనైన "ఉప్పల్"

- అఖిలపక్షం ఆధ్వర్యంలో భారీ ధర్నా..?
- ప్రభుత్వాలు మారిన ఉప్పల్ ఆకాంక్ష నెరవేరేనా..?
- మండలంగా ప్రకటించకుంటే ఎన్నికలను బహిష్కరిస్తాం:జేఏసీ
- ధర్నాలు అడ్డుకున్న పోలీసులు.. ఉద్రిక్తత



**కమలాపూర్ ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి ):**
మండలంగా ఏర్పాటు చేసేందుకు భౌతికంగా,ఆర్థికంగా,జనాభా పరంగా అన్ని అర్హతలు ఉన్న ఆ గ్రామానికి గ్రహణం పట్టుకున్నట్టయింది. మండలంగా ప్రకటించేందుకు ప్రభుత్వాలు మారిన పట్టింపు కరువైంది.ఎన్నికల కోసం మండలాల ఆకాంక్షను ప్రజల్లో గట్టిగా నింపి మండల సాధనను ప్రభుత్వ చెవిన పడవేయడంలో ఇటు ప్రతిపక్షాలు, అటు అధికార పక్షాలు విఫలమయ్యాయి. ఉద్యమాలకు ఊపిరైన గడ్డ,ఉప్పల్ రైలు రోకోతో ఢిల్లీ సర్కార్ని మెడలు వంచి తెలంగాణను తెచ్చిన ఉద్యమస్ఫూర్తున్న గ్రామం.ఆర్థికంగా మేజర్ గ్రామపంచాయతీగా పేరు ఉండి మండలం చేసేందుకు ప్రభుత్వాలు,ఇటు రాజకీయ నాయకులు ప్రేక్షక పాత్ర పోషించడం పట్ల గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.మండలంగా ప్రకటిస్తామని ఇటు బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చి గెలిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో ఇచ్చిన హామీ ప్రతిపక్ష హామీగా మిగిలిపోయింది. దీంతో పోరుబాటే శరణ్యమని ఉప్పల్ జేఏసీ కథం తొక్కింది.ఉప్పెనగమారి గురువారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని కన్నూరు, భీంపల్లి క్రాస్ వద్ద మహా ధర్నా చేపట్టింది.ఈ పార్టీ,ఆ పార్టీ అని తేడా లేకుండా జేఏసీగా ఏర్పడి ఉప్పల్ మండల ఆకాంక్షను ప్రభుత్వాల కు వినపడేలా గర్జించింది.మండలంగా ఉప్పల్ గ్రామాన్ని ఎందుకు ప్రకటించరో? చెప్పాలని ప్రశ్నించింది.జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ప్రజలు రోడ్డుపై బైఠాయించడంతో ఘటన స్థలికి కమలాపూర్ సిఐ హరికృష్ణ ఆధ్వర్యంలో పోలీసు బృందం ఆందోళన కారులను అదుపు చేసింది.బైఠాయించిన ఆందోళన కారులను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో పోలీసులకు ఆందోళనకారులకు మధ్య స్వల్ప ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి.కమలాపూర్ మాజీ ఎంపీటీసీల మండల అధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ..ప్రజల ఆకాంక్షకు ప్రతిగుణంగా ప్రభుత్వాలు పనిచేయాలని ఏకకంఠంతో ఉప్పల్ గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని ప్రభుత్వాలకు తీర్మానాలు చేసి పంపించిన ఉప్పల్ మండల విషయంపై ప్రభుత్వం ఆలస్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాల తీరు ఇలాగే ఉంటే రానున్న రోజుల్లో ఉప్పల్ గ్రామంలో ఉప్పెనగా మారి ప్రభుత్వానికి గుణపాఠం నేర్పుతా మన్నారు.జేఏసీ నేత తోట సురేష్ మాట్లాడుతూ.. ఉప్పల్ మండలం ప్రకటించకుంటే రానున్న ప్రతి ఎన్నికలను బహిష్కరిస్తామని స్వచ్ఛందంగా తమ హక్కుల కోసం పోరాటం సాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం, బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉప్పల్ గ్రామాన్ని మండలంగా ప్రకటిస్తామని చెప్పి ఆలస్యం చేయడంలో మర్మమేంటో చెప్పాలన్నారు. రానున్న రోజుల్లో ఉప్పల్ ఆకాంక్ష కోసం కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఏది ఏమైనాపటికి ప్రజా ప్రభుత్వముగా పేరు తెచ్చుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉప్పల్ ప్రజల ఆకాంక్ష పై మండల కోరికపై ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి దేవేందర్రావు, తూర్పాటి భాస్కర్, తూర్పాటి క్రాంతి, రాణా ప్రతాప్, శ్రీధర్ రావు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ని సత్కరించిన బిజెపి నాయకులు



**నర్సంపేట/(ప్రజాజ్యోతి):**
భారతీయ జనతా పార్టీనర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ గ ఆధ్వర్యంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా ఎన్నికైన శ్రీ వడ్డేపల్లి నరసింహరాములు పూలమాల వేసి శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి పార్టీ కి మరిన్ని సేవలు అందించాలని కోరిన బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డిలి గారు ఇట్టి కార్యక్రమం లో.... పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, బిజెపి నియోజకవర్గ నాయకులు మనీష్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్ల రామచందర్,మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు యాదవ్, ఖానాపూర్ మండల అధ్యక్షులు రాదారపు అశోక్, నెక్కొండ మండల అధ్యక్షులు నాయిని అశోక్, మహిళా మోర్చా నాయకురాలు సూత్రపు సరిత సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ చిన్న), కూనమల్ల పృథ్వీరాజ్, వనపర్తి మల్లయ్య, కొంపెల్లి రాజేందర్, పొనుగోటి రవీంద్ర చారి, మల్యాల సాంబమూర్తి, ఠాకూర్ విజయ్ సింగ్ జిల్లా, వరంగంటి రాజ్ కుమార్, నిశాంత్, రాము వరంగల్ జిల్లా యువమోర్చా నాయకులు కొంకీస విగ్నేష్ గౌడ్, ఎర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

## బంజార సంస్కృతిక సమ్మేళనం



**మరిపెడ,ఫిబ్రవరి06(ప్రజాజ్యోతి):**
తెలంగాణ పాఠశాల విద్యాశాఖ బంజార సంస్కృతి సమ్మేళనం కార్యక్రమం మరిపెడ మున్సిపల్ కేంద్రంలో ఇండోర్ స్టేడియంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు ప్రాథమిక ఉన్నత పాఠశాల,జిల్లా ప్రజా హై స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్టేట్ జెండర్ కోఆర్డినేటర్ హాజారి శిరీష,జిల్లా జెండర్ కోఆర్డినేటర్ విజయకుమారిహాజరయ్యారు. బంజారా కల్చరల్ మీట్ లో కాంపిటేషన్ లలో ఆర్ట్స్ లో ప్రథమ స్థానం జెడ్ పి హెచ్ ఎస్ సీతారాంపురం,ద్వితీయ కేజీబీవీ మరిపెడ, క్రాఫ్ట్స్ లో ప్రథమ స్థానం కేజీబీవీ కొత్తగూడ,ద్వితీయ కేజీబీవీ తొర్రురు, బంజారా నృత్య పోటీలలో ప్రథమ సెయింట్ అగస్టీన్, ద్వితీయజెడ్పిహెచ్ఎస్ సీతారాంపురం విద్యార్థులు సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖాధికారి ఎ.రవీందర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతి ప్రదానం జరిగింది.వక్తలు మాట్లాడుతూ కనుమరుగై పోతున్న బంజారా సంస్కృతి సాంప్రదాయాలను,ఆహార అలవాట్లను, కుట్లు, అల్లికలను, వేషధారణను, పాటలను తరువాత తరానికి అందించే బాధ్యత బంజారా సమాజం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ ఆఫీసర్ అప్పారావు,తాసిల్దార్ సైదులు, ఎంఈఓ అనిత దేవి,బంజార అధికారులు, అతిథులు, 18 పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**రాయపర్తి ,ఫిబ్రవరి 6, (ప్రజాజ్యోతి):**
రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి. ఆర్. ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారంరాయపర్తి మండలం వెంకటేశ్వర పల్లి గ్రామంలో బి. ఆర్. ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మంద అశోక్ తల్లి మంద పద్మ గురువారం అనారోగ్యంతో మరణించగా వారి అంతిమ యాత్రలో పాల్గొని, వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించినరాయపర్తి బి. ఆర్. ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు కార్డురి రత్నాకర్ రెడ్డి, స్థానిక తాజా మాజీ సర్పంచ్ గూబ ఎల్లయ్య, పార్టీ ముఖ్య నాయకులు కార్డురి బాపు రెడ్డి, పొన్నం సతీష్, ఇంతల కుమార్, సామ్రాట్,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ని పరామర్శించిన బిజెపి నాయకులు




**వర్ధన్నపేట ఫిబ్రవరి 06 (ప్రజా జ్యోతి ):**
వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు అరూరి రమేష్ తల్లి గారైన అ-రూరి వెంకటమ్మ ఇటీవల మరణించగా భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి జడ సతీష్ మరియు జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి వెంకటమ్మ చిత్రపటానికి నివాళులర్పించి అరూరి రమేష్ ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. బి. ఆర్. ఎస్ నూ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన జింకురాం తండా గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు. రాయపర్తి ,ఫిబ్రవరి 6 ప్రజా జ్యోతి. రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం రాయపర్తి మండలం జింకురాం తండాకు చెందిన,బీ. ఆర్. ఎస్ పార్టీ,గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు గుగులోతు యాకుబ్ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న ,సంక్షేమ పథకాలు, మరియు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనుల పట్ల ఆకర్షితులై బీ. ఆర్. ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో,తొర్రూరు బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్ ,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంల వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోత్ శ్రీనివాస్, స్టేట్ ఎస్సీ సెల్ కో కన్వీనర్ కందికట్ల రాజయ్య మండల ముఖ్య నాయకులు ఐరెడ్డి ఎల్లారెడ్డి,మాలోతు సీతారాం,దేదావత్ రామ గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య సర్వన్, పి. ఎ. సి. ఎస్ డైరెక్టర్ మాలోతు దేవేందర్, బూత్ కన్వీనర్ భూక్య వెంకన్న మాజీ వార్డు నెంబర్ మాలోత్ రవి గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు గుగులోతు శ్రీనివాస్,గుగులోతు యాకూబ్,గుగూలోతు నిమ్యా పోతన,గుగులోతు సోమన్న,పాల్గొన్నారు.

## యు ఎస్ ఎఫ్ ఐ భారత ఐక్య విద్యార్థి సంఘాల క్యాలెండర్ ఆవిష్కరణ



**నర్సంపేట/ (ప్రజా జ్యోతి ):**
నర్సంపేట స్థానిక సిద్ధార్థ డిగ్రీ, పీజీ కాలేజ్ లో నూతన సంవత్సరం క్యాలెండర్ ని విడుదల చేయడం జరిగింది. యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగిలిచర్ల సందీప్ఈ సందర్భంగా భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగిలిచర్ల సందీప్ మాట్లాడుతూ మహనీ యుల చరిత్రతో క్యాలెండర్ ముద్రించి, మహనీయుల చరిత్రను ముందుకు తీసుకెళ్లడంలో మొదటి భాగంలో ఉంటుందని అన్నారు. అదేవిధంగా విద్యార్థులు మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత చదువు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై భవిష్యత్తులో నూతన సంవత్సర నిర్మాణం కోసం విద్యార్థులందరూ ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో విద్యార్థులకు రావాల్సిన నిధులను విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం అటు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం ఇప్పటికైనా పెండిగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదలకై ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. యూనివర్సిటీ విద్యను కార్పొరేట్ విద్యగా మార్చేందుకు పాలక ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరు సరైనది కాదు అని ఇప్పటికైనా వారి తీరును మార్చుకొని విద్యాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. లేనిపక్షంలో భవిష్యత్తులో ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యుఎస్ఎఫ్ఐ నాయకులురమ్య నందిని రజిత అమల అఖిల రమేష్ నరేష్ రవి రాజు ఎల్లన్న విద్యార్థులను పాల్గొన్నారు.

## ఈటలపై అసత్యపు ఆరోపణలు మానుకోవాలి

- నియోజకవర్గ మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు జేరిపోతుల రమేష్



**కమలాపూర్ ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి ):**
ఎంపీ ఈటల రాజేందర్ పై కావాలనే కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీ నేతలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఎంపీటీసీల ఫోరం నియోజకవర్గ మాజీ అధ్యక్షులు జేరిపోతుల రమేష్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన మాట్లాడుతూ..మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు,మాజీ మంత్రి ఈటల రాజేందర్ కు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫోన్ చేశారని వస్తున్న పుకార్లను ఖండించారు.నిఖార్సైన ఉద్యమకారుడిపై ఇలాంటి ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈటల రాజేందర్ కు రాష్ట్ర వ్యాప్తంగా పెరుగుతున్న ప్రజా ఆదరణ చూసి ఓర్వలేక బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కుట్ర పన్ని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నాయి అని అన్నారు.ఈటల రాజేందర్ పదవుల కోసం పార్టీలు మారే వ్యక్తి కాదని కొనియాడారు.మరొకసారి ఈటల రాజేందర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు.

# రైతులు ఉపాధి హామి పథకాన్ని ఉపయోగించుకోవాలి

## అదనపు డిఆర్డిఓ శ్రీనివాసరావు

**ఆత్మకూరు, ఫిబ్రవరి 06, (ప్రజా జ్యోతి):**

రైతులు ఉపాధి పథకాన్ని ఉపయోగించుకోవాలని హనుమకొండ జిల్లా అదనపు డిఆర్డిఓ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఆత్మకూర్ మండలంలోని తిరుమలగిరి, పెంచికలపేట, ఆత్మకూరు, నీరుకుళ్ళ మరియు కామారం గ్రామపంచాయతీలలో ఉపాధి హామీ ద్వారా చేపడుతున్న నర్సరీ పనులను పరిశీలించారు. కామారం గ్రామంలో లక్ష రూపాయలతో ఎలగొండ రాజు నిర్మిస్తున్న పశువుల పాక, 3 లక్షల రూపాయలతో మూల ప్రసాద్ వ్యవసాయ భూమిలో నిర్మిస్తున్న ఫారంపాండ్, పెంచికలపేట గ్రామంలో 1.10 లక్షలతో ఎగితే రాజయ్య చేపట్టిన నిమ్మ తోటను సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు డిఆర్డిఓ మాట్లాడుతూ.. ఉపాధి హామీ చట్ట ప్రకారం రైతులు వ్యక్తిగత పనులు చేసుకునే అవకాశం ఉందని ఇట్టి అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే మార్చి 2025 వరకు టార్గెట్ ప్రకారం పూర్తి చేయాల్సిన పనులు ఏవైతే ఉన్నాయో వాటన్నింటినీ నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఉపాధి హామీ సిబ్బందికి తెలిపారు. పశువుల పాక, నిమ్మ తోట మరియు ఫారం పాండ్ లాంటి పనులను పరిశీలించారు. ఎండలు పెరుగుతున్నందున వెంటనే అన్ని నర్సరీలలో షేడ్ నెట్ వేయించాలని, మొలకెత్తని ఖాళీ బ్యాగులలో డిమాండ్ ప్రకారం మళ్లీ విత్తనాలు నాటించాలని వర్షాకాలం వచ్చే సరికి మొక్కలు సిద్ధంగా ఉండేలా చూసుకోవాలని అలాగే గ్రామంలో అవెన్యూ ప్లాంటేషన్ క్రింద నాటిన మొక్కలకు ప్రతి శుక్రవారం నీళ్ళు పట్టించాలని సంబంధిత పంచాయతి సెక్రటరీ లకు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస రెడ్డి, అదనపు ప్రోగ్రాం అధికారి డి రాజిరెడ్డి, డిటిసి శ్రీధర్, ఈసీ రాము, టి ఏ లు శ్రీధర్, సురేష్, సుధాకర్, కార్యదర్శు లు అనూష, లావణ్య, బుచ్చిరెడ్డి, శ్వేత, జితేందర్ రెడ్డి, సీవో రాజు, మధు తదితరులు పాల్గొన్నారు.



# జీతాలు మాకెందుకివ్వరు..?

**- అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆక్రోశం**

**నాలుగేళ్లుగా పని చేస్తున్నా ఆరు నెలల జీతం ఇవ్వారా అంటూ ఆగ్రహం**

**నర్సంపేట (ప్రజా జ్యోతి):**




మాతో కలిసి పని చేసే కార్మికులకు జీతాలు ఇస్తున్నారు.. మేము కూడా పని చేస్తున్నాం కదా.. మరి ఎందుకు జీతాలు ఇవ్వడం లేదని ఇద్దరు మున్సిపల్ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. నర్సంపేట మున్సిపాలిటీలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్, పనిచేస్తున్న సిస్టం మేనేజర్ సిస్టమ్ అసిస్టెంట్ జీతాలు గత ఆరు నెలల నుండి ఇవ్వకు ండా చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కుటుంబాన్ని పోషించుకునే తమను ఇలా నిర్లక్ష్యం చేయడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నెల అప్పులు చేయాల్సి వస్తున్నదని, వడ్డీల భారం పెరిగిపోతున్నదని చెప్తున్నారు. కనీసం పండుగలు కూడా చేసుకునే పరిస్థితి లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమకు వేతనాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**సిస్టం మేనేజర్ ఆవేదన..**

మానాన్న అకాల మరణం చెందినారు అయినా కూడా మున్సిపాలిటీ కమిషనరను శాలరీని గురించి అడగడం జరిగింది. కానీ ఇప్పటికి కూడా ఏలాంటి శాలరీ నాకు ఇవ్వలేదు నాకు ఆరు నెలల నుండి శాలరీ రాకపోవడం వల్ల కుటుంబం గడవడం చాలా ఇబ్బందికరంగా ఉంది నేను సిస్టం మేనేజర్ క్రాంతి సిస్టం అసిస్టెంట్ ఆవేదన సిస్టం అసిస్టెంట్ గౌతమ్ కు హార్ట్ లో 20 సంవత్సరాలు క్రితం స్టంట్ బడింది అతను ప్రతి నెల హాస్పిటల్ కి వెళ్లి చెక్ చేపించుకోవాలి కానీ ఆరు నెలల నుండి జీతం రాకపోవడం వలన అతను వెళ్లక అతను ఆరోగ్య పరిస్థితి చాలా బాగాలేదు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

# సమయపాలన లేకుండా నిరంతరం ఇసుక లారీల రద్దీ

**- కాలేజీ విద్యార్థులు స్కూలు పిల్లలకు తప్పని ఇబ్బందులు**

**- పి ఓ గారు లారీల సమయపాలన**

**- పాటించేలా చర్యలు తీసుకోండి**

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్**



**భూపాలపల్లి బ్యూరో ఫిబ్రవరి 6 (ప్రజాజ్యోతి) :**

మండలం కేంద్రం లో ఇసుక లారీలు నిరంతరం సమయపాలన లేకుండా వెళుండడంతో కాలేజీ విద్యార్థులు మరియు స్కూలు పిల్లలకు ఇబ్బందులు తప్పడం లేదని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ అన్నారు. సుమారు 7 క్వారీలు నడుస్తున్నాయని నిరంతరం ఇసుక క్వారీల కు వంద లాది లారీలు నడుస్తున్నాయని వాటి వల్ల వాళ్ళ స్థానిక ప్రజలకూ ఇబ్బంది కలుగుతుందని సమయ పాలన పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని అదే కాకుండా సిబ్బందిని పెంచి ప్రమాదాలను నివారించేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని బెల్లంపల్లి సురేష్ మాదిగ డిమాండ్ చేశారు.

# మహితాపురంలో పోలీసుల కార్టన్ అండ్ చర్చ్ తనిఖీలు

**- పంటల రక్షణకు కరెంటు ఉచ్చులు అమర్చొద్దు**

**- మండల ప్రజలకు వెంకటాపురం ఎస్సై విజ్ఞప్తి**

**వెంకటాపురం, ఫిబ్రవరి 6 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని మహితాపురం గ్రామంలో గురువారం ఎస్సై కొప్పుల తిరుపతిరావు ఆధ్వర్యంలో కార్టన్ అండ్ చర్చ్ తనిఖీలు నిర్వహించారు. కరెంటు ఉచ్చులపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. వెంకటాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలలో పంటల రక్షణ కొరకు లేదా అడవి జంతువుల వేట కోసం విద్యుత్ తీగలు(కరెంటు ఉచ్చులు)అమర్చడం వలన మనుషులు తీవ్ర గాయాల పాలై ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు చాలా ఉన్నాయని, మండల ప్రజలు ఇలాంటి పనులకు పూనుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా కరెంటు తీగలు అమర్చినట్లయితే అలాంటి వారిపై 105 బిఎన్ఎస్, సెక్షన్ 135 ఎలక్ట్రిసిటీ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. సివిల్ పోలీసులు సిఆర్పిఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం



**గణపురం ఫిబ్రవరి 06(ప్రజాజ్యోతి) :**

గణపురం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్ ప్రకటించినందుకు గురువారం మండల కేంద్రంలో బిసి సెల్ మండల అధ్యక్షుడు మేడిపేల్లి రాజు. ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉందని అందుకే బీసీ రిజర్వేషన్ కల్పించాడన్నారు. దీంతో బీసీల లెక్క తేలిందన్నారు. ఇకనుండి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీలకు మరింత న్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. అనంతరం మండలం ఎస్సి సెల్ అధ్యక్షులు ఆరుముల్ల ఎల్ల స్వామి ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తెలంగాణ రాష్ట్ర రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు రేపాక రాజేందర్, భూపాలపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేంపటి భువన సుందర్, జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్షులు బోనాల రాజమౌళి, మాజీ ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్, గౌడ్. దూదపాక దుర్గయ్య, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మొగులూరు రాజు , గణపురం మండల యూత్ అధ్యక్షులు పెండ్యాల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# మహా కుంభాభిషేకం మహోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి బ్యూరో ఫిబ్రవరి 6 (ప్రజా జ్యోతి ):**



శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో నేటి నుండి మూడు రోజులు నిర్వహించనున్న మహా కుంభాభిషేకం మహోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. రోజు వారి కార్యక్రమాల షెడ్యూల్ ను గురువారం ఆయన ప్రకటించారు. మహా కుంభాభిషేకం మహోత్సవ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. స్వామి వారి తీర్థ ప్రసాదాల కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భద్రతా పరమైన చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్య ఏర్పాట్లను పటిష్టంగా అమలు చేసేందుకు అధికారులకు విధులు కేటాయించినట్లు తెలిపారు. 42 సంవత్సరాలు తరువాత జరుగుతున్న అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ మహోత్సవాలను సమన్వయంతో విజయ వంతం చేయాలని సూచించారు. అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మహోత్సవాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. మహోత్సవాలకు విచ్చేయు భక్తులు జిల్లా యంత్రాంగం సలహాలు, సూచనలు పాటించాలని ఆయన సూచించారు. చుట్టుప్రక్కల జిల్లాల నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున పటిష్టమైన బందోబస్తు, రద్దీ నియంత్రణ, వాహనాలు పార్కింగ్ వంటి చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు.

# ఎన్ఎమ్ఎమ్ఎస్ లో మోడల్ విద్యార్థుల ప్రతిభ

**- అభినందించిన పాఠశాల ఉపాధ్యాయ బృందం**




**గణపురం ఫిబ్రవరి 6(ప్రజా జ్యోతి ):**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ (ఎన్ఎమ్ఎమ్ఎస్) స్కాలర్షిప్ కు గణపురం మోడల్ పాఠశాల విద్యార్థులు ఎంపిక య్యారు. 9వ తరగతి చదువుతున్న టి. రిషిత, ఏ శ్రీకృష్ణ లు మంచి ఉత్తీర్ణత సాధించి స్కాలర్ షిప్ సాధించారు. ఎంపికైన విద్యార్థులకు 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు సంవత్సరానికి రూ. 12 వేల చొప్పున ఎంపికైన విద్యార్థుల ఖాతాల్లో కేంద్ర ప్రభుత్వం జమ చేస్తుంది. పాఠశాల నుండి ఎంపికైన ఇద్దరు విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతి ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

# బక్కి సత్తెమ్మ కు నివాళి అర్పించిన ప్రదీప్ రావు



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 6 (ప్రజాజ్యోతి):**

వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 42వ డివిజన్ రంగశాయిపేట ప్రాంతానికి చెందిన బక్కి బుచ్చయ్య సతీమణి బక్కి సత్తమ్మ అకాల మరణం చెందారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు గురువారం వారి నివాసానికి వెళ్లి సత్తెమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఖిలా వరంగల్ మండల అధ్యక్షులు తాళ్లపల్లి అర్జున్ గౌడ్, బిజెపి నాయకులు బక్కి రంజిత్, కర్నె రవీందర్, మోహనా చారి, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## లక్కమారి కాపు సంఘం మండల అధ్యక్షునిగా సత్తిరెడ్డి

## యూత్ మండల అధ్యక్షునిగా ప్రభాకర్ రెడ్డి



**పాలకుర్తి ఫిబ్రవరి 07 ( ప్రజా జ్యోతి ) :**

మండల లక్కమారి కాపు సంఘం రాష్ట్ర, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నూతన కమిటీ ఎన్నుకోవ డానికి గురువారం సమావేశం నిర్వహించడం జరిగినది. సంఘం నూతన అధ్యక్షులు,యూత్ అధ్యక్షులు సింగిరెడ్డి సత్తిరెడ్డి, కడుదూరి ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బక్క కొమురెల్లి, ఇంద్రారెడ్డి, పొన్నాల వెంకన్న, ప్రధాన కార్యదర్శి అనుముల ఎల్లారెడ్డి, సహాయ కార్యదర్శి మూసుకు కొమురెల్లి, గోనె సోమన్న, గొట్టుకుల సోమనాదం, కోశాధికారి ముసుకు ఇంద్రారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా గోనె సత్యనారాయణ, సోమల్లు అనుముల మహేందర్, సోమల్లు, అశోక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనుముల నర్సిరెడ్డి ఉపాధ్యక్షులు అనుముల మల్లారెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు గోనె దామోదర్ రెడ్డి గోనే మైసి రెడ్డి జిల్లా అధ్యక్షుడిగా పెంతల శేఖర్ రెడ్డి జిల్లా యూత్ అధ్యక్షులుగా అనుముల కుమార్ రెడ్డి, గోనె మహేందర్ రెడ్డి వివిధ గ్రామాల సంఘం కుల బాంధవులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు విజయోస్తు పుస్తకాల పంపిణీ



**కొడకండ్ల / జనగామ, ఫిబ్రవరి 06 (ప్రజాజ్యోతి) :**

మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న 359 మంది విద్యార్థుల కోసం జనగామ జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ వారు రూపొందించిన విజయోస్తు గణిత స్మార్ట్ లర్నింగ్ మెటీరియల్ ను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 26 మంది పదవ తరగతి విద్యార్థులకు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పత్తి వెంకటాద్రి చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చంద్రమౌళి, కిష్టయ్య, సత్యనారాయణ, వెంకన్న, మనక, మోయిజుద్దీన్, సతీష్, మల్లేశ్వర్ కనకరాజు, శేఖర్, సుజిత్, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పలు పార్టీల నాయకులు



**మొగుళ్లపల్లి ఫిబ్రవరి 6(ప్రజాజ్యోతి):** : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన యాదవ సంఘం మాజీ అధ్యక్షుడు, మాజీ వార్డ్ మెంబర్ కొడారి చిన్న ఐలయ్య ఈరోజు గుండెపోటుతో మరణించడంతో సన్నిహితుల ద్వారా సమాచారం తెలుసుకున్న బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము లు వేర్వేరుగా హాజరై మృతుని కుటుంబాన్ని పరామర్శించి మృతుని కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కాంగ్రెస్ నాయకులు బోయిని కుమారస్వామి, యాదండ్ల కొమరవెల్లి మణికర్ సామల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**- డ్రగ్స్‌ఫ్రీ తెలంగాణ 2కే రన్ పోస్టర్ ఆవిష్కరించిన ఏసిపిలు నందిరాం నాయక్, తిరుపతి మరియు తహసిల్దార్ ఎండి ఇక్బాల్**





**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 6 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జేయు) ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ఫిబ్రవరి 12న వరంగల్ పోచమ్మ మైదాన్ జంక్షన్ నుండి కేఎంసి వరకు చేపట్టబోతున్న 2కే రన్ కార్యక్రమ ప్రచార పోస్టర్ ను గురువారం వరంగల్ ఏసిపి నందిరాం నాయక్, మామునూర్ ఎసిపి తిరుపతి, వరంగల్ ఎమ్మార్వో ఇక్బాల్, సిఐలు రమేష్ , రాజ్ గోపాల్, ఆవిష్కరించారు. మాట్లాడుతూ మత్తు పదార్థాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. వార్తల సేకరణ, సమాజంలోని అవినీతి అక్రమాలను వెలికి తీసే అంశాలే కాకుండా ప్రజలకు ఉపయోగపడే మరియు డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం ప్రజలను చైతన్యవంతం చేసే కార్యక్రమాన్ని చేపట్టిన తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులకి అభినందనలు తెలియజేశారు. ఇట్టి 2కే రన్ లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జేయు స్టేట్ జనరల్ సెక్రటరీ తోకల అనిల్ కుమార్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్, ప్రధాని కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి, ఉపాధ్యక్షులు లింగబత్తిని కృష్ణ, కందికొండ గంగరాజు, బత్తుల సత్యం,నాగపురి నాగరాజు, ఈద శ్రీనాథ్, కార్యవర్గ సభ్యులు నాగపూరి అవినాష్, సురేష్, పాల్గొన్నారు.



## క్రీ:శే: ఏకు మల్లేష్ జ్ఞాపకార్థం 100 డప్పులు బహుకరణ



**టేకుమట్ల ఫిబ్రవరి 06 (ప్రజాజ్యోతి):**

టేకుమట్ల ఎం.ఆర్.పి. ఎస్ ఎం. ఎస్.పి మం డల అధ్యక్షులు రేణికుంట్ల శంకర్ మాదిగ,మచ్చ శ్రీకాంత్ మాదిగ ఆధ్వర్యంలో డప్పు ల పంపిణి కార్యక్రమం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా భూపాలపల్లి జిల్లా ఎం. ఆర్.పి.ఎస్ ఎం.ఎస్. పి ఇం చార్జ్ అంబాల చంద్రమౌళి మాదిగ హాజరైనారు. వారు మాట్లాడు తూ ఏబిసిడి వర్గీకరణ కోసం లక్ష డప్పులు వెయ్యి గొంతుల సాంస్కృతిక ప్రదర్శన కార్యక్ర మనికి హైదరాబాదులో జరగబోయే సభకు మండలంలోని వెంకట్రావపల్లి మాజీ సర్పంచ్ క్రీ:శే:ఏకు మల్లేష్ జ్ఞాపకార్థం వారి కుమారుడు హన్మకొండ లో లావణ్య హాస్పిటల్ వైద్యులు డా:ఏకు నవీన్ 100 డప్పులు బహుకరిం చారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల నాయకులు దళిత బిడ్డలందరూ ఈ సభకు ప్రతి ఒక్కరు డప్పు చేత పట్టుకొని అధిక సంఖ్యలో ఈ సభను ప్రపంచం తిలకించేలా సర్కారు దిగివచ్చి వర్గీకరణను అమలు చేసే విధంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ డప్పులు పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవైఎస్ జిల్లా అధ్యక్షులు మంద తిరుపతి మాదిగ, ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు రేణుకుం ట్ల సంపత్ మాదిగ,ఎం ఎస్ పి జిల్లా నాయకులు కన్నూరి సారయ్య మాదిగ, అక్కల రాజయ్య ఎం ఆర్ పి ఎస్ మండల ప్రధానకార్యదర్శి ఇల్లందుల శంకర్ మాదిగ,ఎం ఎస్ పి మండల ప్రధాన కార్యదర్శి అంబాల సారయ్య మాదిగ, ఎంఎస్పి మండల ఉపాధ్యక్షులు అక్కల భద్రయ్య మాదిగ, ఎం ఆర్ పి ఎస్ నాయకులు బోయిని శ్రీకాంత్ మాదిగ,బోయిని రజినీకాంత్ మాదిగ పాల్గొన్నారు.

# పెరుమాండ్ల సంకీస గ్రామంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం..



**దోర్నకల్ ఫిబ్రవరి 6,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో పెరుమాండ్ల సంకీస గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గండుబాబు ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. సీఎం రేవంత్?రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు.ఎస్సీ వర్గీకరణ నివేదికను అసెంబ్లీలో ఆమోదానికి స?మ్మతం తెలిపి నందుకు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు . మీడియా సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ..కాంగ్రెస్ మేనిఫెస్టోలో హామీ మేరకు కుల గణన ఎస్సీ వర్గీకరణ జరిగిందని,ఇది కాంగ్రెస్ పార్టీ మార్క్ విజయం అని అన్నారు. ఈ వర్గీకరణకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డికి డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ కి మండల కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సిపిఎం, బారాస పార్టీల నుండి నాలుగు కుటుంబాలు అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారని వారిని కండవ కప్పి జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్ ఆహ్వానించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గండు బాబు,బ్లాక్ కాంగ్రెస్ కాసం శేఖర్, మైనార్టీ మండల అధ్యక్షులు అఫ్జల్, డైరెక్టర్ వెంకన్న, ఆంగోత్ వెంకన్న, దోమటిరణ్,శ్రీను,శివరాంతేజవత్,నగేష్,నాగరాజు,మధు,రాముదేవయ్య,బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్పొరేట్ ప్రయోజనాలు కాపాడేందుకే కేంద్ర బడ్జెట్

- ప్రజా సంఘాల
- ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పత్రం దహనం



**డోర్నకల్,ఫిబ్రవరి 6(ప్రజాజ్యోతి):** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌లో తెలంగాణ పూసే లేదుబడా కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలను కాపాడే విధంగా ఉందని మానుకోట జిల్లా రైతు సంఘం సభ్యులు శెట్టి వెంకన్న అన్నారు. డోర్నకల్ మున్సిపల్ కేంద్రంలో గాంధీ విగ్రహం ముందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పత్రాన్ని దహనం చేశారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా రైతు సంఘం కార్యదర్శి శెట్టివెంకన్న, సిపిఎం మండల కార్యదర్శి ఉప్పెనపల్లి శ్రీనివాస్, మీడియా సమావేశంలో మాట్లాడుతూ వేతన జీవులను పెద్దఎత్తున సంతృప్తి పరుస్తామంటూ ముష్టి వేసినట్టు ఊరట కల్పించారని తెలిపారు.దేశ ప్రజల బడ్జెట్ అంటూ ప్రధాని మోడీ గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. రాష్ట్రంలో బీజేపీ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు,ఆరుగురు ఎంపీలున్నా రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబట్టలేక పోయారని తెలిపారు.రాష్ట్ర విభజన హామీలను గాలికొదిలేశారని పేర్కొన్నారు. ఆదిలాబాద్‌లో సీసీఐ ఫ్యాక్టరీలు, రాష్ట్రంలో విమానాశ్రయాల ఏర్పాటుకు రైల్వేకోచ్ ఫ్యాక్టరీ ,బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ,ఐఐఎం, హైస్పీడ్ రైల్వే ట్రాక్‌లకు నిధుల ఊసే లేదని విమర్శించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కొన్ని రాష్ట్రాలకు మాత్రమే నిధులు కేటాయించారని తెలిపారు.ఎరువుల సబ్సిడీ నిధుల్లో కోతరూ.50,65, 345 కోట్లతో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో రూ.12,76,338 కోట్లు, అంటే 25.2 శాతం వడ్డీల చెల్లింపునకే కేటాయించారని వారు వివరించారు.వ్యవసాయ రంగానికి గతం కన్నా రూ.10 వేల కోట్లు తగ్గించారని తెలిపారు.ఎరువుల సబ్సిడీకి రూ.11 వేల కోట్లు కోత విధించారని పేర్కొన్నారు.ప్రధాని మోడీ దేశంలో రూ.25 కోట్ల మందిని దారిద్ర్య రేఖకు ఎగువకు తెచ్చామని చెప్తూనే 2029 వరకు 80 కోట్ల మందికి ఐదు కిలోల చొప్పున రేషన్ షాపుల ద్వారా ఉచిత బియ్యం పంపిణీ చేస్తామన్నారని గుర్తు చేశారు.ఉపాధి హామీ చట్టానికి 2023-24లో రూ.89,154 కోట్లు ఖర్చు చేయగా, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.86 వేల కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు. దళిత, గిరిజనులకు బడ్జెట్, సబ్‌ప్లాన్ కింద చేసిన కేటాయింపులు ఆ వర్గాల అభివృద్ధికి ఏమాత్రం ఉపయోగపడడం లేదని పేర్కొన్నారు.ఈ వర్గాలకు కేటాయించిన నిధులను నోడల్ ఆఫీసర్ ద్వారా ఆవాసాలు,రహదారులు,తాగునీరు,విద్య,వైద్య సౌకర్యాలు కల్పిస్తే ఆ వర్గాల్లో కొంతమేరకైనా అభివృద్ధి జరుగుతుందని వివరించారు. దళితులకు 16 శాతం కేటాయించాల్సి ఉండగా,ఐదు శాతం నిధులు మాత్రమే కేటాయించారని విమర్శించారు. గిరిజనులకు ఏడు శాతం నిధులు కేటాయింపునకు బదులు రెండు శాతం కేటాయించారని తెలిపారు.విద్య, వైద్య రంగాలకు చాలా స్వల్పంగా కేటాయింపులు మూడు శాతంలోపే కేటాయింపులున్నాయని పేర్కొన్నారు. పారి శ్రామిక రంగం ఉత్పత్తికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. కార్పొరేట్లకు పన్ను రాయితీలు, బ్యాంకుల అప్పుల ఎగవేతకు అవకాశం కల్పిస్తూ తయారు చేసిన ఈ బడ్జెట్‌ను పారి శ్రామిక, వ్యవసాయ అభివృద్ధికి అనుకూలంగా తీర్చిదిద్దాలని కోరారు. వలసలను, ఆత్మహత్య లను నిరోధించే విధంగా బడ్జెట్‌ను రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మన అశోకుమార్,ొబ్బవెంకటరెడ్డి,దాసరిమల్లేషం, పెంటిక వెంకట్రాములు, ఎండి నవాబ్, బద్దెల వెంకటేశ్వర్లు, జేవీఆర్, రాజేందర్, గండు రవి, పుట్టశ్రీనివాస్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సంపన్నుల కోసమే

-సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతుల దహనం



**హసన్‌పర్తి, ఫిబ్రవరి-06(ప్రజాజ్యోతి):** భారత పార్లమెంటులో ఇటీవల దేశ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారాం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టే విదంగా ఉందని హసన్ పర్తి మండల సీపీఐ (ఎం ) పార్టీ కార్యదర్శి గుమ్మడి రాజు ల రాములు అన్నారు. గురువారం సీపీఐ (ఎం) పార్టీ హసన్ పర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో ఎర్రగ ట్టుగుట్ట వద్ద కేంద్ర బడ్జెట్ పత్రాలను దహనం చేసి,నిరసన వ్యక్తం చేశారు.రాములు మాట్లాడుతూ దేశ జనాభాలో అత్యధికంగా 90 శాతం మంది ప్రజలు దేశ సంపద సృష్టికర్తలైన కార్మికులకు, వ్యవసాయ కార్మికులకు, రైతులకు బడ్జెట్లో అన్యాయం జరిగిందని అన్నారు.ఈ బడ్జెట్ పేదలపై పన్నులు వేసి అతికొద్ది మంది కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెట్టే బడ్జెట్ అని విమర్శిం చారు.బడ్జెట్ సమావేశాల్లో సంపద సృష్టికర్తలకు వాటా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేకపోతే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు నాంపల్లి మౌనిక,కార్మిక సంఘం నాయకులు అయినాల రామలింగేశ్వర రావు,సీపీఐ(ఎం) నాయకులు శంకర్,సామి,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# విమలాదేవి దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్సీ సారయ్య



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 6(ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ కౌన్సిలర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోలుగొడ్డు సారయ్య సతీమణి విమలాదేవి ఇటీవల మృతి చెందారు. గురువారం విమలదేవి దశదిన కర్మ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వ రాజు సారయ్య పాల్గొని వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం అందజేశారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వర్ రావు, కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్, పోశాల పద్మ, మాజీ మేయర్ గుండా ప్రకాష్ రావు, మాజీ కార్పొరేటర్లు కేడల పద్మ, జన్ను రవి, బాసాని శ్రీనివాస్, పీఏసిఎస్ చైర్మన్ కేడల జనార్ధన్, నేతలు గోరంటల రాజు, సామాజిక వేత్త మండల పరశురాములు, కరాటే ప్రభాకర్, బోలుగొడ్డు శ్రీనివాస్, పోషాల స్వామి వివిధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, స్థానికులు, పాల్గొన్నారు.

# దేవస్థానం ఆదాయం ఆలయ అభివృద్ధికా కమిటీల కా?

- పాత, కొత్త కమిటీలు గ్రామస్తులకు లెక్కలు చెప్పకపోవడానికి ఆంతర్యం ఏంటి ?



**వర్ధన్నపేట ఫిబ్రవరి 06 (ప్రజా జ్యోతి ):** వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామంలో కొలువై ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవుని కళ్యాణం, పట్నాలు ఒగ్గు పూజారులచే నిర్వహించబడును. అదేవిధంగా ఈ సంవత్సరం 2025 సంక్రాంతి కూడా జాతర నిర్వహించడం జరిగినది. అయితే ఈ ఆలయానికి గత పది సంవత్సరాల నుండి గ్రామంలోని పెద్దలచే కమిటీ వేసి ఆ కమిటీ ఆధ్వర్యంలోజాతర నిర్వహించడం జరుగుతుంది. గడచిన పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండడం చేత బీఆర్ఎస్ నాయకులే కమిటీ అధ్యక్షునిగా కొనసాగినారు. కానీ ఆలయానికి సంబంధించిన లెక్కలు గ్రామానికి, గ్రామ ప్రజలకు తెలియపరచలేదు. గత సంవత్సరం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామంలోని కాంగ్రెస్ పెద్దలు కమిటీ కోసం ఎమ్మెల్యే దగ్గర కుస్తీ పడి బీఆర్ఎస్ నాయకులతో గొడవపడి కాంగ్రెస్ పార్టీ నాయకున్ని కమిటీ అధ్యక్షునిగా ఎన్నుకొని కాంగ్రెస్ నాయకులు కమిటీ సభ్యులుగా రెండు సంవత్సరాల నుండి కొనసాగుతున్నారు. వారు కూడా ఆలయానికి సంబంధించిన లెక్కలు గ్రామ ప్రజలకు తెలియపరచలేదు. మరి ఈ సంవత్సరం కనీసం ఒగ్గు పూజారులకు ఇచ్చే వాటాల విషయంలో కూడా కమిటీ సభ్యులకు ఒగ్గు పూజారులకు పరస్పర ఆరోపణలు జరుగుతున్నాయని గ్రామస్తుల ఆరోపణ.ఇప్పటికైనా వర్ధన్నపేట ఎమ్మెల్యే కలగజేసుకొని కొత్త కమిటీని నియమించేటప్పుడు ఎంత శ్రద్ధ చూపారో అదే విధంగా దేవుని సొమ్మును దేవుని ఆలయ అభివృద్ధికి చెందే విధంగా గ్రామస్తులకు లెక్కలు చూపి ఆలయ అభివృద్ధి చేయాలని గ్రామస్తులు,భక్తులు వేడుకుంటున్నారు...

# డిప్యూటీ జైలర్ కు మాతృ వియోగం



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 6 (ప్రజాజ్యోతి):** నగరంలోని రంగశాయిపేటకు చెందిన వరంగల్ సెంట్రల్ జైలు డిప్యూటీ జైలర్ శెంకేసి వెంకటేశ్వర్లు మరియు ఎన్పీడీసీఎల్ వరంగల్ డీఈ శెంకేసి మల్లికార్జున్ ల తల్లి కమలమ్మ(82) గురువారం కన్నుమూశారు. కొంతకాలంగా కమలమ్మ వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారు. ఆమె భౌతిక కాయానికి సెంట్రల్ జైలు డిప్యూటీ సూపరింటెండెంట్లు వెంకటేశ్వర స్వామి, గీత, ఎంపీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, ఎన్పీడీసీఎల్ ఇంజనీర్లు, కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేడల జనార్దన్, మండలపరశురాములు పలువురు స్థానిక ప్రముఖులు నివాళులర్పించారు. అంత్యక్రియలు శుక్రవారం రంగశాయిపేటలో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.



## రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహణ



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 6(ప్రజాజ్యోతి):**
ప్రజాశాంతికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వరంగల్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝ ఆదేశాల మేరకు వరంగల్ టాస్క్ ఫోర్స్ ఏసిపి ఎ మధుసూదన్ ఆధ్వర్యంలో రౌడీషీటర్లకు హెచ్చరికలు జారీ చేశారు. కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం నగరంలోని మట్వాడ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రజాశాంతికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ ఎ సి పి ఎ.మధుసూదన్ రౌడీషీటర్లకు హెచ్చరికలు జారీ చేశారు. రౌడీషీటర్లు నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామని, అసాంఘిక కార్యకలాపాలు కొనసాగించేవారిపై గట్టి నిఘా ఉంటుందని కౌన్సెలింగ్ చేశారు. సత్ప్రవర్తన కలిగినవారిపై రౌడీషీట్లను తొలగించడానికి ఉన్నతాధికారులకు నివేదిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ ఏసిపి ఎ మధుసూదన్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్స్ ఎస్ రాజు, కె శ్రీధర్, ఎం రంజిత్ కుమార్, జి బాబులాల్, ఎల్ పవన్ కుమార్ లు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం కల్గిస్తే కేసులు నమోదు

**మహాముత్తారం,ఫిబ్రవరి 6.(ప్రజాజ్యోతి):**
మండలంలోని వజినపల్లి గ్రామ శివారులో వ్యవసాయం సాగు చేస్తున్న వజినపల్లి పోలంపల్లి ముత్తారం కొత్త ముత్తారం గ్రామాల రైతులు ములుగుపల్లికి వెళ్ళే త్రీ ఫేస్ కరెంటుకు అంతరాయం కల్గిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని విద్యుత్ అధికారులు తెలిపారు.ఇటువంటి చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేసి 5 సం సంవత్సరాల జైలుకు పంపనున్నట్లు విద్యుత్ అధికారులు హెచ్చరించారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



**మహాముత్తారం,ఫిబ్రవరి 6.(ప్రజాజ్యోతి):**
మండలంలోని ములుగుపల్లిలో చిర్ర పోశయ్య ఇటీవలే మరణించగా వారి చిత్రపటానికి ములుగుపల్లి బిఆర్ఎస్ గ్రామ యూత్ అధ్యక్షులు భూతం మధుకర్ పూలు వేసి నివాళులు అర్పించారు.మృతుని కుటుంబానికి 25 కిలోల బియ్యం అందజేశారు.ఆయన వెంట యూత్ ఉపాధ్యక్షులు చిర్ర చంటి చిర్ర సురేష్ చిర్ర భాస్కర్ చిర్ర సంపత్ చిర్ర సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా ముసిన పోలీస్ క్రీడలు

### - పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులకు ఎస్పీ బహుమతులు అందజేత







**భూపాలపల్లి బ్యూరో ఫిబ్రవరి 6 (ప్రజాజ్యోతి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడలు ఘనంగా ముగిశాయి. భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియ ంలో నిర్వహించిన పోలీసు క్రీడలు జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్, నాలుగు రోజులపాటు జరిగాయి. ఈ క్రీడల్లో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమానికి ఎస్పీ కిరణ్ ఖరే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భూపాలపల్లి సబ్ డివిజన్, జిల్లా పోలీసు కార్యాలయ వింగ్ పోటీలను ప్రారంభించి, ఎస్పీ పాల్గొ ని, క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. క్రికెట్ పోటీల్లో భూపాలపల్లి జట్టు విజేతగా నిలవగా, మొగుళ్ళపల్లి జట్టు రన్నరప్ గా నిలిచింది. ఈ సందర్భం గా క్రీడా పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులకు ఎస్పీ బహుమతులు అందజేశారు. అనంతరం ఎస్పీ కిరణ్ ఖరే క్రీడల సక్సెస్ కృషి చేసిన పోలీసు అధికారులు, ఫిజికల్ డైరెక్టర్లకు, వివిధ శాఖల అధికారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, డీఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, ఇన్స్పెక్టర్లు నరేష్ కుమార్, రామచంద్రరావు మల్లేష్, వెంకటేశ్వరరావు, నగేష్, కిరణ్ రత్నం శ్రీకాంత్ జిల్లాలోని జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## వైద్య సిబ్బంది బాధ్యతగా పనిచేయాలి
## పూర్తిస్థాయి వైద్య సేవలు అందేలా చూడాలి




**గణపురం ఫిబ్రవరి 06(ప్రజాజ్యోతి):**
వైద్య సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని సమయపాలన పాటించాలని పూర్తిస్థాయి వైద్య సేవలు అందేలా చూడాలని డిఎంహెచ్ ఓ మధుసూదన్ అన్నారు. గురువారం ఆయన గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి లో ఫార్మసీ, ల్యాబ్, లేబర్ రూమ్, వార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా రోగులను నుపరామర్శించారు. వైద్య సిబ్బంది కచ్చితంగా సమయపాలన పాటించాలని ఆదేశించారు ఈ నెల

**డిఎంహెచ్ ఓ మధుసూదన్**

10 న ప్రారంభమయ్యే జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం విజయవంతం చేయాలన్నారు. అనంతరం వైద్య అధికారిని అల్లూరి అనూషను ఆసుపత్రి నిర్వహణ విషయాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమానికి అందరూ సహకరించాలిఈనెల 10న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నులిపురుగుల నివారణ దినోత్సవానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని విభాగాల అధికారులు సిబ్బంది సహకరించాలని ఆరోగ్య కేంద్రం ఎైద్యాధికారిని అనూష విజ్ఞప్తి చేశారు. గురువారం పాఠశాలల ఉపాధ్యాయ బృందం అంగన్వాడి, ఆస్పత్రి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అందరూ సహకరించాలని డాక్టర్ అనూష విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థి కుటుంబానికి పది లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి



**టేకుమట్ల ఫిబ్రవరి 06 (ప్రజాజ్యోతి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలో ఎస్సీ హాస్టల్లో చదువుకుంటున్న విద్యార్థి పురాణం సంతోష్ మూడు రోజులుగా కూలి పనులకు తీసుకపోతున్న పర్యవేక్షణ చేయకుండా నిర్లక్ష్యం చేసిన వార్డెన్,వాచ్‌మేన్ లను సస్పెండ్ చేయాలి. టేకుమట్ల మండలంలోని పంగిడిపల్లిగ్రామానికి చెందిన పురాణం భవాని కుమారుడు పురాణం సంతోష్ కుటుంబాన్ని సందర్శించి సంతోష్ ఆత్మ శాంతి కలగాలని నివాళులర్పించిన సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్,బహుజన్ సమాజ్ పార్టీజిల్లా అధ్యక్షులు పొన్నం బుచ్చయ్య గౌడ్.వారు మాట్లాడుతూ హాస్టల్లో చదువుకుంటూ విద్యార్థులు రోజువారిగా బడికి పోతున్నారా లేదా అనేది పర్యవేక్షణ చేయాల్సినటువంటి అధికారులు నిర్లక్ష్యం మూలంగానే సంతోష్ ఇతరులు పిలిస్తే పొలం పనులకు వెళ్లి వాగులో ఉన్నటువంటి చెక్ డ్యాంలో పడి చనిపోయినాడు. ఈ చావుకు కారణమైన వారిని పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేసి వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతుని కుటుంబానికి పదిలక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ను డిమాండ్ చేస్తున్నాం.లక్షల రూపాయలు జీతాలు తీసుకున్నటువంటి అధికారులు హాస్టల్లో స్థానికంగా ఉండకపోవడం వారానికి రెండు,మూడుసార్లు రావడం పిల్లలు ఏమి చేస్తున్నారు అనేది పర్యవేక్షణ చేయకపోవడం అసలు పిల్లలందరూ బడికి పోతున్నారా లేదా అని చూడకపోవడం ఇట్లాంటి నిర్లక్ష్యం మూలంగానే నిరుపేద దళిత విద్యార్థి ఈరోజు చనిపోవడం అనేది చాలా బాధాకరం ఇట్లాంటి మళ్లీ పునరావృతం కాకుండా ఉండాలంటే జిల్లా డిడి లోకల్ హాస్టల్స్ ను ప్రతి వారానికి ఒకసారి తనిఖీ చేయాలి కానీ వార్డెన్ చెప్పిందే వింటూ ఏ హాస్టల్లో కూడా జిల్లా డిడి తనిఖీ చేసిన దాఖలు కానరావడం లేదు.తక్షణమే నిర్లక్ష్యం చేసిన అధికారులపై చర్యలు తీసుకొని చట్టపరమైనకేసులు నమోదు చేసి ఉద్యోగం నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తునా